జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 22 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక : 33 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:36 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

# నిబంధనలకు తూట్లు..

## అనుకూలమైన వారికే పనులు... అధికారుల చేతివాటం.. ఖజానాకు గండి

## 35% లెస్‌కు కాదని, 5% లెస్ కే కట్టబెట్టిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

## రూ.91.56 లక్షల పనిలో ఏకపక్షం.. టెండర్ రద్దుకు కాంట్రాక్టర్ డిమాండ్

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్



ప్రభుత్వ ఆదాయానికి లబ్ధి చేకూర్చాల్సిన ఇంజినీర్లే స్వయంగా సంస్థ ఖజానాకు గండికొడుతూ ప్రజాధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. గత సంఘటనలు మినహాయిస్తే తాజాగా ఎల్బీనగర్ జోన్ టెండర్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలు చోటు చేసుకున్నాయి. అర్హత కలిగిన కాంట్రాక్టర్లను పకనపెట్టి, తమకు అనుకూలమైన వారికి పనులు కట్టబెడుతూ ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయలు గండికొట్టిన తీరు చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే ..ఎల్బీనగర్ జోన్ పరిధిలో జూలై 2026 నుంచి మార్చి 2027 వరకు మానవ వనరులు, యంత్రాల సరఫరా (ఎస్‌టీఎఫ్ బృందాల)కు రూ.91,56,257 లక్షల విలువైన పనులకు సంబంధించి సంబంధిత ఇంజినీర్ టెండర్ నోటిఫికేషన్ (టెండర్ ఐడీ 723192) విడుదల చేశారు. ఈ టెండర్ ప్రక్రియలో నిబంధనల ప్రకారం పూర్తి అనుభవం ఉన్న ఏజెన్సీలు(సివిల్ కాంట్రాక్టర్) పోటీ పడ్డాయి. ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించేలా అత్యల్పంగా 35శాతం లెస్‌కు కోట్ చేశారు. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) నాగేందర్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి. 35శాతం లెస్‌తో ప్రభుత్వ ధనాన్ని ఆదా చేసే ఏజెన్సీని అన్యాయంగా తిరసరించి, కేవలం 5శాతం లెస్ వేసిన తమ అనుకూల కాంట్రాక్టర్‌కు ఈ టెండర్‌ను ఖరారు చేశారని సదరు బాధిత ఏజెన్సీ ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై 'పైసా వసూల్' ఆరోపణలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి )**



కొంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఓ అధికారి వ్యవహారశైలిపై 'పైసా వసూల్' ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ అనుమతులు, నిబంధనల ఉల్లంఘనల పేరుతో ప్రజలు, నిర్మాణదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అనుమతుల కోసం కార్యాలయాలను ఆశ్రయిస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారిక రుసుములతో పాటు అదనంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పారదర్శకతను పెంచి, అవినీతి ఆరోపణలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని

# ప్రశాంతంగా జరుపుకోవాలి

### గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు జిహెచ్ఎంసి, పోలీసులకు సహకరించాలి

### శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ

### శంషాబాద్ జోన్ జిహెచ్ఎంసి పరిధిలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై శంషాబాద్ జోనల్ కార్యాలయంలో సమన్వయ సమావేశం

### పాల్గొన్న జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ డిసిపి రాజేష్, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, వివిధ శాఖల అధికారులు




**రాజేంద్రనగర్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ పేర్కొన్నారు. రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు మరియు గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో శంషాబాద్ జోన్ - మిగతా2లో

# పిఆర్సి డిఏలు ఓపిఎస్ పునరుద్ధరణకు డిమాండ్

### 27న కలెక్టర్ ఎదుట ధర్నా

### సెప్టెంబర్ 1 న హైదరాబాదులో మహాధర్నా

### ఆందోళన బాటలో ఉద్యోగులు

### జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్

### టిజిఈజెఏసి జిల్లా కన్వీనర్ డాక్టర్ రామారావు



**యాచారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు ఉద్యోగ సంఘాలు సిద్ధం కావాలని జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, డాక్టర్ టిజిఈజెఏసి జిల్లా కన్వీనర్ రామారావు పేర్కొన్నారు. పిఆర్సిని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న ఆరు లను విడుదల చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్సిల్ స్కీమ్ సిసిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ (ఓపిఎస్) విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ రా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

ఉద్యోగులు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని జీవో నెంబర్ 25 ను సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 90 అమలు చేయడంతో పాటు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్, కార్మికులకు సంబంధిత ఇతర పెండింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఏసి ప్రకటించిన కార్యాచరణలో భాగంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నారని సెప్టెంబర్ 1న పెన్షనర్ విద్రువ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారని అన్నారు. సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు. పిఆర్సి అమలు చేయాలని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న పిఆర్సి అమలు కాకపోవడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండటం ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి కారణం అవుతుంది సిసిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణ పై ఇచ్చిన హామీలు అమలులో జాప్యం జరుగుతుందని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ,ఆరోగ్యపతకం సమస్యలు వెంటనే పరిష్కరించి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సర్వే నంబర్ 151

## ప్రభుత్వ చెరువు శిఖం భూమేనని


# రెవెన్యూ శాఖ నిర్ధారణ

### 372.5 గజాల్లో ఐదు అంతస్తుల నిర్మాణం ఉన్నట్లు మండల సర్వేయర్ నివేదిక

### నిర్మాణం నిలిపి, కూల్చివేత అంశాన్ని పరిశీలించాలని జిహెచ్ఎంసి కి హెచ్ఎండిఏ లేఖ

### భవన అనుమతి రద్దు చేయాలని మియాపూర్ సర్కిల్‌కు తహసీల్దార్ మోస్ట్ అర్జెంట్' లేఖ

### లేఖలు వచ్చినా చర్యలేవంటూ జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆగ్రహం



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**

అది ప్రభుత్వ భూమి... అందులోనూ చెరువు శిఖం. రెవెన్యూ రికార్డులు ఇదే చెబుతున్నాయి. మండల సర్వేయర్ క్షేత్రస్థాయి కొలతల్లోనూ అదే తేలింది. హైకోర్టు ఆదేశాలతో నిర్వహించిన సర్వేలో ఐదు అంతస్తుల నిర్మాణం సర్వే నంబర్ 150లో కాకుండా ప్రభుత్వ రేగులకుంట పరిధిలోని సర్వే నంబర్ 151లో ఉన్నట్లు నిర్ధారించారు.నిర్మాణ అనుమతి రద్దు చేయాలని తహసీల్దార్ అధికారికంగా లేఖ కూడా రాశారు.అయినా నిర్మాణంపై కనిపించే చర్య ఎందుకు లేదన్న ప్రశ్న ఇప్పుడు హాఫీజ్‌పేట్‌లో గట్టిగా వినిపిస్తోంది.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, హాఫీజ్‌పేట్ గ్రామంలోని సర్వే నంబర్ 151 మొత్తం 17 ఎకరాల 14 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు పేర్కొంటున్నాయి. ఈ భూమిని 'రేగులకుంట శిఖం సర్కారీ'గా వర్గీకరించడంతోపాటు ప్రభుత్వ జలవనరుగా, నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చినట్లు శేరిలింగంపల్లి తహసీల్దార్ లేఖ స్పష్టం చేస్తోంది.పత్రాలు సర్వే నంబర్ - మిగతా2లో

# సన్న వరి సాగుకు ఎకరానికి రూ.500 బోనస్

**బోనస్ పొందాలంటే రైతులు సెప్టెంబర్ 10 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**
**తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని**



**తలకొండపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రైతులు ఖరీఫ్ 2026లో సన్న వరి సాగు చేసే రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల సన్న వడ్లను సాగు చేసే రైతులకు ఎకరానికి రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తిని వెల్లడించారు.ఈ బోనస్ పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఇందుకు సెప్టెంబర్ 10, 2026 నే ఆఖరు తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.ఆ తేదీ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్ కుదరదని స్పష్టం చేశారు.బోనస్ వచ్చే ఏడు సన్న రకాలు సాంబ మసూరి (బీపీటీ–5204),హెచ్ఎంటీ సోనా, తెలంగాణ సోనా(ఆర్ఎన్ఆర్–15048),జై శ్రీరామ్,కేఎన్ఎం–1638,కేఎన్ఎం–7715,వరంగల్ సన్నాలు (డబ్ల్యూజీఎల్–44) లను నిర్ణయించారు.రైతులందరూ డీలర్ల వద్ద విత్తనాలు కొన్న రైతులు అదే డీలర్ వద్ద,సొంత విత్తనం లేదా యూనివర్సిటీలు,కృషి విజ్ఞాన కేంద్రాల నుంచి విత్తనం తెచ్చుకున్న రైతులు తమ గ్రామ ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.నిర్ణీత గడువులోగా నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ బోనస్ వర్తిస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు..

# చిట్టారమ్మ,పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్





**ఉప్పల్,ఆగస్టు21(ప్రజాజ్యోతి):** ఇందిరా నగర్ కాలనీలోని చిట్టారమ్మ పోచమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మక కల్యాణ్, కొత్త కిషోర్ గౌడ్, చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, జక్క రాములు, పుల్లకండ్ల జంగారెడ్డి, ధనగల్ల యాదగిరి, విశ్వం గుప్తా తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 21 ప్రజా జ్యోతి** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, వ్రతాన్ని ఆచరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ దత్రపు దేవా కుమార్ కు రెండవసారి బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా అవార్డు ప్రకటించిన హైదరాబాద్ యూనివర్సిటీ





**ఉప్పల్,ఆగస్టు21,(ప్రజాజ్యోతి):** గత 15 ఏళ్ల నుండి ఈనాడు ఫోటో జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న దత్రపు దేవకుమార్ కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము- 2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దత్రపు దేవకుమార్ కు అవార్డు ను ప్రధానం చేశారు, యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ చెల్లి జనార్ధన రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి అవార్డు రెండోసారి అందుకోవడం ప్రత్యేకము, ఫోటో జర్నలిజం లో తనదైన శైలిలో ప్రత్యేకమైన ఫోటోలను తీసి ప్రజా సమస్యలు సామాజిక అన్యాయాలను అణగారిన వర్గాల సమస్యలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తెస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారు, ప్రజా సమస్యలను సమాజ దృష్టికి తీసుకెళ్లడంలో ఫోటో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని నమ్మకముతో ఆయన పని చేస్తున్నారు, గత పదిహేను సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో ఫోటో జర్నలిస్టుగా తను అందిస్తున్న సేవలకు మరోసారి గుర్తింపు పొందడం పై జర్నలిస్టులు మీడియా ప్రతినిధులు దత్రపు దేవ కుమార్ ను అభినందించారు, ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజా సమస్యలను కెమెరాలో బంధించి వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు,

# 'నైరా' కలెక్షన్‌ను విడుదల చేసిన మలబార్ గోల్డ్



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** మలబార్ గోల్డ్, డైమండ్స్ సహజ రత్నాలతో రూపొందించిన 'నైరా' ఆభరణాల కలెక్షన్‌ను నటి, మోడల్ శ్రీనిధి శెట్టి చేతుల మీదుగా విడుదల చేసినట్లు మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ బ్రాండ్ ముఖచిత్రంగా నటించిన ప్రచార చిత్రాన్ని కూడా శ్రీనిధి శెట్టి ఆవిష్కరించిందని తెలిపారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో జరుగుతున్న 'జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్'లో భాగంగా ఈ కలెక్షన్‌ను పరిచయం చేస్తున్నట్లు చెప్పారు. రత్నాలు, అన్‌కట్ ఆభరణాల తయారీ ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు సెప్టెంబర్ 14 వరకు అందిస్తున్నట్లు సంస్థ తెలిపారు. సంప్రదాయ చిల్లై, పచ్చి ఆభరణాల కళను ఆధునిక డిజైన్‌తో మేళవించి 'నైరా'ను రూపొందించినట్లు పేర్కొన్నారు. సహజ రత్నాల ప్రత్యేకత, అత్య...

# ఉప్పల్ జోన్‌లో ఫ్రీ లెఫ్ట్ ప్రతిపాదనలపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

**ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, సురక్షిత రాకపోకలకు సమగ్ర జంక్షన్ అభివృద్ధి చర్యలు**





**ఉప్పల్,ఆగస్టు21(ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి ఉప్పల్ జోన్ పరిధిలోని హబ్సిగూడ జంక్షన్,లిటిల్ ఫ్లవర్ కాలేజీ జంక్షన్, ఉప్పల్ జంక్షన్ తదితర కీలక ప్రాంతాల్లో ప్రతిపాదిత ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా జంక్షన్లలో ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ పరిస్థితి, వాహనాల రాకపోకలు, రహదారి వెడల్పు, అందుబాటులో ఉన్న రోడ్ స్పేస్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా సమగ్ర జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ముందుకు తీసుకెళ్లాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జంక్షన్ అభివృద్ధిలో వాహనాల సాఫీ రాక పోకలతో పాటు సురక్షితమైన రోడ్ జ్యామెట్రీ, అందుబాటులో ఉన్న రహదారి స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించడం, ట్రాఫిక్ కదలికలను మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన మార్పులు, మెరుగుదలలను ప్రతిపాదించాలని ఆదేశించారు.హబ్సిగూడ జంక్షన్‌లో ఆక్రమణలపై చర్యలు,హబ్సిగూడ జంక్షన్ వద్ద శ్రీ చైతన్య కాలేజీ ఐ ఐ హెచ్ ఎం హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించిన అనధికార నిర్మాణాలు, పార్కింగ్ కారణంగా ఏర్పడిన రోడ్ ఆక్రమణలను అధికారులు గుర్తించారు. ప్రజలు, వాహనదారుల సురక్షిత రాకపోకలకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టి, జంక్షన్ వద్ద అవసరమైన క్లియర్ రోడ్ స్పేస్‌ను పునరుద్ధరించారు.ట్రాఫిక్ ప్రవాహాన్ని అడ్డుకునే ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, పార్కింగ్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా వరలక్ష్మి పూజలు



**తలకొండపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్ర సమీపంలోని ఎత్తైన గుట్టపై స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు,దీపారాధనలు చేసి,హారతులు పట్టారు.సౌభాగ్యం,సకల సంపదలు కలగాలని వేడుకున్నారు.ఆలయం భక్తులతో కిటకిటలాడింది.మహిళలందరూ సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రతి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆసక్తిగల మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి,అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.పూజకు కావలసిన సామాగ్రిలు పసుపు, కుంకుమ, గంధం,అగరవత్తులు,కర్పూరం,వక్కలు–2,ఖర్జూర పండ్లు–2,తమలపాకులు–5,లక్ష్మీదేవి ఫోటో లేదా రూపాయి బిళ్ల,పువ్వులు, పండ్లు,కొబ్బరికాయలు–2, పంచామృతం తీసుకురావాలని పండితులు సూచించారు.

# ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ అమలు చేయాలి

**టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ డిమాండ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని సాంకేతిక కళాశాలల్లో ఫ్యాకల్టీ అటెండెన్స్ కోసం ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ సిస్టంను వెంటనే అమలు చేయాలని తెలంగాణ స్టేట్ టెక్నికల్ కాలేజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ స్థానంలో ఫేషియల్ రికగ్నైజేషన్ విధానాన్ని అమలు చేయాలని గత ఏడాది ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, ఇప్పటికీ అనేక కళాశాలల్లో అది అమలు కావడం లేదని ఆయన తెలిపారు. బయోమెట్రిక్ విధానంలో కొన్ని కళాశాలల్లో సిలికాన్ థంబ్‌లను ఉపయోగించడం, మరికొన్ని చోట్ల ఉదయం, సాయంత్రం మాత్రమే బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం వంటి అక్రమ విధానాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఫ్యాకల్టీ కొరత ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, నిరుద్యోగ అధ్యాపకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సాంకేతిక కళాశాలల్లో క్యాడర్ రేషియో అమలు కావడం లేదని, నిబంధనల ప్రకారం క్యాడర్ రేషియో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# కేంద్రీయ విద్యాలయంలో ఉద్యోగాలు




**ఆగస్టు 25న ఇంటర్వ్యూలు**

**బోయిన్ పల్లి, ఆగస్టు 21.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయంలో వివిధ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పాఠ శాల అధికారులు తెలిపారు. ఆగస్టు 25, 2026న ఇంటర్వ్యూలు జరగనున్నాయి. వివిధ పోస్టులకు ఎంపిక పీజీటీ, జియోగ్రఫీ, టీజీటీ--ఇంగ్లిష్, సోషల్ సైన్స్, స్పోర్ట్స్ కోచ్, యోగా కోచ్, కౌన్సిలర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.ఉదయం 9.30లోపు హాజరు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఆగస్టు 25న ఉదయం 9.30 గంటల్లోపు పికెట్ కేంద్రీయ విద్యాలయంలో హాజరుకావాలని పాఠశాల అధికారులు సూచించారు.

# తుల్జాపూర్ భవానీ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**. శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు**

**బోయిన్ పల్లి,ఆగస్టు21.(ప్రజా జ్యోతి):** శ్రావణ శుక్రవారం సందర్భంగా కంటో న్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఆలయ మర్యాదలతో స్వాగతంఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## సర్వే నంబర్ 151 ప్రభుత్వ చెరువు శిఖం

# భూమేనని రెవెన్యూ శాఖ నిర్ధారణ

-మొదటిపేజీ తరువాయి

150వి.. నిర్మాణం మాత్రం 151లో! ఎం/ఎస్ శ్రీరామ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి వి. శ్రీనివాసరావు వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, భవన అనుమతులు పక్కనే ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ 150కు సంబంధించినవని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. కానీ గ్రామ మ్యాప్ ఆధారంగా మండల సర్వేయర్, గిర్దావర్ నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో ఐదు అంతస్తుల నిర్మాణం భౌతికంగా సర్వే నంబర్ 151లోనే ఉన్నట్లు తేలిందని నివేదిక చెబుతోంది.ప్లాట్ నంబర్లు 513/2, 513/3, 516కు సంబంధించిన 372.5 చదరపు గజాల స్థలంలో ఈ నిర్మాణం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనికి జారీ చేసినట్లు పేర్కొన్న భవన అనుమతి నంబర్ 3476/జిహెచ్ఎంసి/సూ్రా/2023-బిపి, తేదీ 17-09-2023ను తక్షణమే రద్దు లేదా ఉపసంహరించుకోవాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కె. మహిపాల్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు.హైకోర్టు ఆదేశాలతోనే సర్వే, డబ్ల్యూ.పి. నెంబర్.4217 శీట 2026లో హైకోర్టు 10-02-2026న ఇచ్చిన ఆదేశాల ప్రకారం నిర్మాణ స్థలం సర్వే నంబర్ 150లో ఉందా, 151లో ఉందా నిర్ధారించేందుకు సర్వే నిర్వహించారు.నిర్మాణం సర్వే నంబర్ 151లో ఉన్నట్లు తేలితే రెవెన్యూ అధికారులు విచారణను కొనసాగించవచ్చని కోర్టు పేర్కొంది.దీంతో సర్వే పూర్తి చేసిన అధికారులు నిర్మాణం ప్రభుత్వ శిఖం భూమిలోనే ఉన్నట్లు నిర్ధారించి, భూఆక్రమణ చట్టం-1905లోని సెక్షన్ 7 కింద నోటీసులు జారీ చేశారు.నోటీసును స్వీకరించలేదని పేర్కొంటూ భవనానికి అంటించి పంచనామా నిర్వహించారు. అనంతరం సెక్షన్ 6(1) కింద ఫ్రమ్ -విఐ తొలగింపు ప్రొసీడింగ్స్ కూడా జారీ చేసినట్లు తహసీల్దార్ లేఖలో వెల్లడించారు.ఫిబ్రవరిలో హెచ్ఎండిఏ.. ఆగస్టులో తహసీల్దార్ లేఖ జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి 28-01-2026న ఇచ్చిన వినతిపత్రంపై హెచ్ఎండిఏ స్పందించింది. ఎల్ ఆర్. నెంబర్.1494/సి ఎ యూనిట్/ఫ్లాగ్/హెచ్ఎండిఎ/2026, తేదీ 11-02-2026తో జిహెచ్ఎంసి కమిషనర్‌కు లేఖ పంపింది. ప్రభుత్వ రేగులకుంట భూమిలో నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, కూల్చివేత అంశంపై చర్యలు తీసుకోవాలన్న వినతిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరింది. సంబంధిత స్థలం జిహెచ్ఎంసి పరిధిలో ఉందని హెచ్ఎండిఎ స్పష్టం చేసింది.అయితే ఈ పత్రం ఇరిగేషన్ శాఖది కాదు. ఇది హెచ్ఎండిఎ చీఫ్ ప్లానింగ్ అధికారి కార్యాలయం నుంచి జిహెచ్ఎంసి కమిషనర్‌కు పంపిన లేఖ.మరోవైపు ఎల్ ఆర్. నెంబర్.బి/ 1140/2025, తేదీ 13-08-2026తో శేరిలింగంపల్లి తహసీల్దార్ మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు భవన అనుమతి రద్దు చేయాలని లేఖ రాశారు.ఈ విషయాన్ని మోస్ట్ అర్జంట్ గా పరిగణించాలని కూడా స్పష్టంగా పేర్కొన్నారు.లేఖ ప్రతులను జోనల్ కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు పంపించారు.రెండు లేఖలున్నా చర్య ఎందుకు లేదు? హెచ్ఎండిఎ ఫిబ్రవరిలోనే జిహెచ్ఎంసి కి సమాచారం పంపగా,ఆగస్టులో తహసీల్దార్ నిర్మాణ అనుమతిని రద్దు చేయాలని మున్సిపల్ అధికారులకు రాశారు.అయినా మియాపూర్ సర్కిల్-48 డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్య లేదా సమాధానం కనిపించడం లేదని కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆరోపించారు. తహసీల్దార్, రెవెన్యూ, సర్వే అధికారుల నివేదికలు ప్రభుత్వ భూమి అని చెబుతున్నాయి.హైకోర్టు ఆదేశాలతో చేసిన సర్వేలోనూ అదే తేలింది. అయినా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారుల మౌనానికి కారణమేంటి?” అని ఆయన ప్రశ్నించారు.ఈ విషయాన్ని తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, భవన అనుమతి రద్దు చేయాలని మున్సిపల్ అధికారులకు లేఖ రాస్తున్నామని, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చినట్లు కసిరెడ్డి తెలిపారు.సంబంధిత డిప్యూటీ తహసీల్దార్‌కు మౌఖిక ఆదేశాలు కూడా జారీ చేసినట్లు చెప్పారు.బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నంబర్లను తప్పుగా చూపించి అనుమతులు పొందారా? అనుమతి ఒక సర్వే నంబర్‌కు ఉండగా నిర్మాణం మరో సర్వే నంబర్‌లో ఎలా జరిగింది? క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అనుమతులు జారీ చేశారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని, నిర్మాణాన్ని నిలిపివేసి, భవన అనుమతిని రద్దు చేయాలని కోరారు. నకిలీ లేదా తప్పుదోవ పట్టించే పత్రాలు వినియోగించినట్లు దర్యాప్తులో తేలితే నిర్మాణదారుల తోపాటు సహకరించిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ, హెచ్ఎండిఏ లేఖలపై ఏ చర్య తీసుకున్నారో మియాపూర్ సర్కిల్ అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఈ ఆరోపణలపై సంబంధిత డిప్యూటీ కమిషనర్, నిర్మాణ సంస్థ అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

## నిజాంపేట్లోని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి.

-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**కత్బుల్లాపూర్ ఆగస్టు 21(ప్రజాజ్యోతి )** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 103లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని అనేక చోట్ల ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్లను తరుమారు చేసి కొంతమంది కబ్జాదారులు కబ్జా చేయడం సర్వసధారం అయింది. అని అన్నారు. అదే విధంగా నిజాంపేట్ సర్వే నెంబర్ 103ను కూడా తప్పుడు పత్రాలతో రిజిస్టేషన్ చేసుకొని ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేశారు అని అన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 102,103 మధ్యలో సర్వే నెంబర్ 104 లో కొంత బిట్టు ఎలా ఉంటది అని ప్రశ్నించారు. కనుక కబ్జా అయినా ప్రభుత్వ భూమిని వెంటనే కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ కార్యదర్శి ఆశి. యాదయ్య, కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భక్తులకు పసుపు--కుంకుమ పంపిణీ**



**బోయినపల్లి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పెద తొక్కట్ట, న్యూ బోయినపల్లి సికింద్రాబాద్ వార్డు--1లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, శివ పార్వతి అపార్ట్‌మెంట్స్ వద్ద జక్కుల అమృత పూర్ణ చందర్ రెడ్డి, జక్కుల రూపా మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ఆలయానికి విచ్చేసిన భక్తులకు పసుపు--కుంకుమ పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మీదేవి దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.

## ‘సీఎంఆర్ఎఫ్’తో నిరుపేదలకు ఎంతో మేలు


- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**తలకొండపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనారోగ్యంతో బాధపడే వారు ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సీఎంఆర్,ఎల్ఓసిలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘు రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్,రేణు రెడ్డి,వెంకట్ రెడ్డి,మండల నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి స్వర్ణ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన జ్యోతి భీమ్‌భరత్**



**చేవెళ్ల, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్‌భరత్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మహిళా కాంగ్రెస్ బలోపేతానికి మరింత కృషి చేయాలని జ్యోతి భీమ్‌భరత్ ఆకాంక్షించారు. ఆమె నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా సాముహిక వరలక్ష్మీ వ్రతం



**షాబాద్ ఆగస్టు 21 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని శ్రీమతి వెలగపూడి విమలవతి శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈరంగారి రమేష్, దండు యాదవ రెడ్డి, బుచ్చిరెడ్డి గోపాల్ రెడ్డి, నారాయణ, శివరాజ్ గౌడ్, హరిశంకర్ తదితరులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజ ప్రారంభించారు. అనంతరం మాతృమూర్తుల ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రత సంకల్పాన్ని నిర్వహించారు. ప్రవీణ్ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా తెలంగాణ ప్రాంత కన్వీనర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వాణి సక్కుబాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామూహిక వరలక్ష్మీ వ్రతం ప్రాధాన్యతను వివరించారు. సమాజ నిర్మాణంలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమని, మాతృమూర్తి దేవతా స్వరూపమని పేర్కొన్నారు. దైవభక్తి, అమ్మతనం గొప్పతనాన్ని వివరించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి జీవన విధానం, విలువలు అలవర్చాలని సూచించారు. “మొక్కై వంగనిది మానై వంగదు” అనే సామెతను ఉదహరిస్తూ బాల్యంలోనే పిల్లలకు సంస్కారం, క్రమశిక్షణ నేర్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం అందరిపై శ్రీ వరలక్ష్మీదేవి కరుణా కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షిస్తూ, వరలక్ష్మీ వ్రత మంగళహారతి పాటతో తన ప్రసంగాన్ని ముగించారు.ల ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆచార్య బృందం, మాతృమూర్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాంతి పాఠంతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా కొండ్రు శంకర్

సమస్యలపై సంఘటితమై ఐక్యంగా పోరాడాలి



**యాచారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చింతపట్లలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కొండ్రు శంకర్ అధికార ప్రతినిధిగా కందుకూరి రాజశేఖర్ ప్రధాన కార్యదర్శిగా మస్కు లింగం ప్రధాన కార్యదర్శిగా కుంటిరి శంకర్, ఉపాధ్యక్షులుగా మస్కు రమేష్, మచ్చ అరుణ్, కోశాధికారిగా మస్కు పృథ్వీ, సహాయ కార్యదర్శిగా మస్కు శేఖర్ ఇతర కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికైన వారికి మండల నాయకులు నియామక పత్రాలను అందజేశారు. ఎన్నికైన వారంతా మండల జిల్లా కమిటీ నాయకుల సమన్వయంతో మాదిగలను సంఘటితం చేసి సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మూలి మహేష్, మండల అధికార ప్రతినిధి మాజీ మస్కు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## త్రిద కిచెన్ ప్రారంభోత్సవం లో ముఖ్యఅతిథిగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి






**ఉప్పల్,ఆగస్టు21(ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిద కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్రిద కిచెన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి, ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. మేడిపల్లి ప్రాంతంలో కొత్త వ్యాపారాలు, సంస్థలు ప్రారంభం కావడం స్థానికంగా ఉపాధి అవకాశాల కు కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో త్రిద కిచెన్ నిర్వాహకులు,పవన్ గౌడ్, సోమయ్య,సాయిరాం గౌడ్ స్థానిక నాయకులు,వివిధ పార్టీ ల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన రాసాల మంజుల-వెంకటేష్ యాదవ్ దంపతులు





**ఉప్పల్,ఆగస్ట్21,(ప్రజాజ్యోతి):** శ్రావణ శుక్రవారం సందర్భంగా బోడుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయం లో మాజీ కార్పొరేటర్ రాసాల మంజుల,వెంకటేష్ యాదవ్ దంపతులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారికి ముక్కుపుడక సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఆలయ పూజారు లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించగా, ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో సందడిగా మారాయి.ఈ సందర్భంగా రాసాల మంజుల,వెంకటేష్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి, విశ్వాసంతోనే ముక్కుపుడక సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మీత ఫృద్వీ యాదవ్, రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, రాసాల నర్సింగ్ రావు యాదవ్, రాసాల బాల మల్లేష్ యాదవ్, రాసాల శ్రీసైలం యాదవ్, రాసాల సత్యనారాయణ యాదవ్, రాసాల రమేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు దేవరకొండ వీరాచారి, సామల జయేందర్ రెడ్డి, జనిగె బంగారు యాదవ్, జనిగె అంజనేయులు యాదవ్, కొండా రాంచందర్ యాదవ్, రాపోలు శంకరయ్య, మన్నె ప్రభాకర్ రెడ్డి, యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్, కొత్త కిరణ్ గౌడ్, శ్రీరాముల జ్ఞానేశ్వర్, పన్నాల జనార్ధన్ రెడ్డి తదితరులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు

హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పవు సీఐ మల్లికార్జున రెడ్డి



**మొయినాబాద్: ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రహదారిపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను ఆపి వాహనదారుల పత్రాలను పరిశీలించారు. ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ రామచందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

# కాలే శ్రీకాంత్ పుట్టినరోజు.. శుభాకాంక్షల వెల్లువ



**చేవెళ్ల, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను గజమాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాలే యాదయ్య బాటలో పయనిస్తూ శ్రీకాంత్ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గౌడ్, రాళ్ళగూడెం రామ్‌రెడ్డి, మాల్గారి బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తేలి రవీందర్ రెడ్డి, హరి చరణ్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రటరీ మాల్గారి లక్ష్మణ్‌రెడ్డి, పాలగుట్ట బీఎల్ఏ జి. మధుసూదన్‌రెడ్డి, జి.అభిలాష్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సింగప్ప గూడ యూత్ ప్రెసిడెంట్ జాఫర్ తదితరులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఆర్సి డిఏలు ఓపిఎస్ పునరుద్ధరణకు డిమాండ్.




యాచారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు ఉద్యోగ సంఘాలు సిద్ధం కావాలని జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, డాక్టర్ టిజిఈజెఏసి జిల్లా కన్వీనర్ రామారావు పేర్కొన్నారు. పిఆర్సిని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న ఆరు లను విడుదల చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్సిల్ స్కీమ్ సిసిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ (ఓపిఎస్) విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ రా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

ఉద్యోగులు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని జీవో నెంబర్ 25 ను సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 90 అమలు చేయడంతో పాటు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్, కార్మికులకు సంబంధిత ఇతర పెండింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఎసి ప్రకటించిన కార్యాచరణలో భాగంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నారని సెప్టెంబర్ 1న పెన్షనర్ విద్రువ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారని అన్నారు. సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు. పిఆర్సి అమలు చేయాలని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న పిఆర్సి అమలు కాకపోవడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండటం ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి కారణం అవుతుంది సిసిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణ పై ఇచ్చిన హామీలు అమలులో జాప్యం జరుగుతుందని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ,ఆరోగ్యపతకం సమస్యలు వెంటనే పరిష్కరించి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఖేలో ఇండియా పథకానికి మద్దతు తెలిపిన ఒలింపియన్ జ్వాలా గుత్తా





-క్రీడారంగాన్ని మార్చే ఈ పథకం ఎప్పుడో రావాల్సింది: జ్వాలా గుత్తా

-2026 - 31 సంవత్సరాల కాలానికి పునరుద్ధరించిన పథకానికి గతంలో కంటే 8 రెట్లు అదనంగా రూ.29,054 కోట్ల నిధుల కేటాయింపు - ఈ పథకం ద్వారా మద్దతు పొందే క్రీడాకారుల సంఖ్యను 10 రెట్లు పెంచాలని లక్ష్యం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** పునరుద్ధరించిన ఖేలో ఇండియా పథకం భారత క్రీడారంగం రూపురేఖలను మార్చే సామర్థ్యం కలిగి ఉందని రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న (2012 లండన్, 2016 రియో) క్రీడాకారిణి, ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పతక విజేత జ్వాలా గుత్తా అన్నారు.హైదరాబాద్ లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ పథకం క్రీడారంగంలో పెనుమార్పు తీసుకొచ్చే గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని,చాలా కాలం క్రితమే ఈ పథకం రావాల్సిందని ఆమె పేర్కొన్నారు. జ్వాలా గుత్తాతో పాటు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీఎస్) వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.సోనిబాలా దేవి, బెంగళూరులోని భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ) ప్రాంతీయ డైరెక్టర్ విష్ణు సుధాకరన్, ఢిల్లీలోని ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. హిమబిందు కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో హిమ బిందు మాట్లాడుతూ...ఖేలో ఇండియా పథకంలోని కీలక అంశాలను,తెలంగాణ వంటి రాష్ట్రంపై ఈ పథకం చూపించే ప్రభావాన్ని వివరించారు. 2026--31 కాలానికి అమలయ్యే ఈ పథకానికి గత కేటాయింపుతో పోలిస్తే 8 రెట్లు పెంచి రూ.29,054 కోట్లను కేటాయించారు.ఈ పథకం ద్వారా మద్దతు పొందే క్రీడాకారుల సంఖ్యను 10 రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకం కింద క్రీడల్లో అట్టడుగు స్థాయి నుంచి ఒలింపిక్ స్థాయి ప్రతిభకు చేరుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. వ్యవస్థలోని లోటుపాట్లను ఈ పథకం పరిష్కరిస్తుంది. కోచ్‌లతో బోర్డును ఏర్పాటు ద్వారా చిన్నారుల క్రీడా ప్రతిభను మరింత మెరుగుపరచేందుకు అవకాశం ఉంటుంది. అకాడమీల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, మౌలిక సదుపాయాలు, క్రీడా సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయి అని హిమబిందు తెలిపారు.తెలంగాణలో క్రీడల అభివృద్ధికి కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధిక ప్రాధాన్యత ఇస్తోంది.రాష్ట్రంలో మొత్తం 33 ఖేలో ఇండియా కేంద్రాలను మంజూరు చేశారు. వీటిలో మాజీ ఛాంపియన్ క్రీడాకారులు 601 మందికి పైగా క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరిలో ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇందులో రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్, ఫెన్సింగ్ తదితర క్రీడాంశాల్లో మొత్తం 254 మంది క్రీడాకారులకు శిక్షణ,ప్రోత్సాహం అందుతోంది. వీరిలో 152 మంది పురుషులు, 102 మంది మహిళా క్రీడాకారులు ఉన్నారు. రాష్ట్రంలో అథ్లెటిక్స్,జిమ్నాస్టిక్స్, షూటింగ్,బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, సైక్లింగ్, టెన్నిస్,ఫుట్‌బాల్ తదితర క్రీడాంశాల్లో మొత్తం 19 ఖేలో ఇండియా గుర్తింపు పొందిన అకాడమీలను ఏర్పాటు చేసేందుకు నోటిఫై చేశారు.మహిళల కోసం క్రీడల (స్పోర్ట్స్ ఫర్ ఉమెన్) విభాగం కింద తెలంగాణలో 127 అస్మిత లీగ్‌లు నిర్వహించగా, వీటిలో 20,921 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.గుత్తా ఇలా అన్నారు.నేనూ ప్రభుత్వ అండతోనే ఎదిగాను.ప్రభుత్వ మద్దతు లేకుండా ఒక క్రీడాకారిణిగా నేను సాధించినదంతా సాధ్యమయ్యేది కాదు. కొత్త రూపంలోని ఈ ఖేలో ఇండియా పథకం చాలా ఆశాజనకంగా కనిపిస్తోంది. క్షేత్ర స్థాయి నుంచి అభివృద్ధి, సుస్థిరతపై దృష్టి సారించడంతో,పిల్లలను క్రీడలకు పంపడాన్ని తల్లిదండ్రులు చాలా సురక్షితంగా భావిస్తారు. క్రీడలను ప్రోత్సహించడంపై ప్రభుత్వం ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తూనే ఉంది.ఇది ఈ రంగంపై గణనీయ ప్రభావం చూపుతుంది. దీని ప్రభావం కూడా అపారంగా ఉంటుంది.ఈ పథకంతో అనుబంధం ఉన్నందుకు నేను సంతోషంగా ఉన్నాను అని అన్నారు.

# కిలో వెండి కిరీటాన్ని అందించిన ప్రముఖ వ్యాపారవేత్త



**కాప్రా జవహర్ నగర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్లోని శాంతినగర్ ముత్యాలమ్మ దేవాలయానికి ప్రముఖ వ్యాపారవేత్త మేకల అయ్యప్ప కుటుంబ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి గ్రామ దేవత అయినటువంటి ముత్యాలమ్మ తల్లికి ఒక కిలో వెండి కిరీటాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడానికి విచ్చేయగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేకల అయ్యప్ప మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకారం అందించానని అన్నారు. గ్రామ దేవత అయిన శ్రీ ముత్యాలమ్మ తల్లి జవహర్ నగర్ ప్రజలందరికీ ఎల్లప్పుడు రక్షణగా ఉంటూ వారికి తల్లి ఆశీస్సుల తో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో సామరస్యం, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, బండ కింది ప్రసాద్ గౌడ్, మేకల భార్గవ్,సుధాకర్ చారి, సోమయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, అయ్యప్ప సతీమణి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్తాండ్ నగర్‌లో పటేల్ జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం

-కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ మార్తాండ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పటేల్ జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ హాజరై,తన చేతుల మీదుగా మెడికల్ స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు,సరసమైన ధరలకు జనరిక్ మందులు లభించేలా పటేల్ జనరిక్ మెడికల్ స్టోర్ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ప్రజల నమ్మకం,ఆదరణను పొందుతూ వ్యాపారంలో మంచి పేరు సంపాదించి,భవిష్యత్తులో మరిన్ని శాఖలుగా విస్తరించాలని ఆయన కోరుకున్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొహ్మద్ అలీ,కాశీం సాహెబ్, జహీద్ భాయ్,గఫూర్ భాయ్, మొయిజ్ పటేల్,షాబీర్ సాహెబ్,తిరుపతి పటేల్, దామోదర్,సయ్యద్ సాయిద్ అహ్మద్,మొహ్మద్ అమీర్,వసీం సాహెబ్,అంజి,అజ్జు, ఫహీం,శంషు,షేక్ అస్లాం,ముక్తార్, మహబూబ్,కచ్చావా దీపక్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు

హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పవు సీఐ మల్లికార్జున రెడ్డి



**మొయినాబాద్: ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రహదారిపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను ఆపి వాహనదారుల పత్రాలను పరిశీలించారు. ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ రామచందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

# కాలే శ్రీకాంత్ పుట్టినరోజు.. శుభాకాంక్షల వెల్లువ





**చేవెళ్ల, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను గజమాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాలే యాదయ్య బాటలో పయనిస్తూ శ్రీకాంత్ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గౌడ్, రాళ్ళగూడెం రామ్‌రెడ్డి, మాల్గారి బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తేలి రవీందర్ రెడ్డి, హరి చరణ్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రటరీ మాల్గారి లక్ష్మణ్‌రెడ్డి, పాలగుట్ట బీఎల్ఏ జి. మధుసూదన్‌రెడ్డి, జి.అభిలాష్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సింగప్ప గూడ యూత్ ప్రెసిడెంట్ జాఫర్ తదితరులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం మానేస్తేనే ఆరోగ్యానికి భరోసా..

--------అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీషకృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి)** ప్లాస్టిక్ వినియోగం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దాని వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందన్నారు. వేడి టీ, కాఫీ వంటి పానీయాలను ప్లాస్టిక్ కప్పులు, కవర్లలో తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు ఆహారంలో కలిసిపోయి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. గతంలో అరుదుగా కనిపించే క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రస్తుతం ఎక్కువ మందిని వేధిస్తున్నాయని, జీవనశైలి మార్పులతో పాటు ప్లాస్టిక్ వినియోగం పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే పెద్ద మార్పు సాధ్యమవుతుందని అన్నారు. షాపింగ్‌కు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే సమయంలో బుట్టలు, హోటళ్ల నుంచి ఆహారం తీసుకువచ్చే సమయంలో స్టీల్ లేదా ఇతర పునర్వినియోగ పాత్రలు తీసుకెళ్లడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ ను తగ్గించడం కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతీ పౌరుడి సామాజిక బాధ్యత అని ఛైర్పర్సన్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో వైఎస్ జగన్‌కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం

**జగన్‌ను ప్రత్యేకంగా కలిసిన బీఆర్ఎస్ యువనేత**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్ పర్యటన సందర్భంగా నగరంలో ఆయనకు ఘనంగా చిర్రా రవీందర్ యాదవ్ స్వాగతం పలికారు. జగన్ పర్యటనను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోస్టర్లు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు.ముఖ్యంగా బేగంపేట్‌తో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వాగత బ్యానర్లు,కటౌట్‌లు ఆకట్టుకున్నాయి. శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌కు స్వాగతం పలుకుతూ భారీగా పోస్టర్లు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు. ధీరుడు వైఎస్ జగన్‌కు స్వాగతం వజ్రం ఎక్కడ ఉన్నా మెరుస్తుంది వంటి నినాదాలతో ఏర్పాటు చేసిన స్వాగత కటౌట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జగన్‌తో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో కూడిన భారీ కటౌట్ కూడా పలువురిని ఆకట్టుకుంది.జగన్‌ను ప్రత్యేకంగా కలిసిన రవీందర్ యాదవ్... హైదరాబాద్ పర్యటనలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చిర్రా రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా,సరదాగా ముచ్చటించుకున్నారు.చిర్రా రవీందర్ యాదవ్ యోగక్షేమాలను వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. కుటుంబం,వ్యక్తిగత విషయాలతో పాటు ప్రస్తుత పరిస్థితులపై కూడా ఇరువురు ఆరా తీసుకున్నట్లు తెలిసింది.జగన్‌తో జరిగిన ఈ భేటీ పూర్తిగా ఆత్మీయ వాతావరణంలో సాగింది.చాలాకాలం తర్వాత కలుసుకున్న ఆప్యాయతతో ఇరువురు పరస్పరం పలకరించుకుని కొద్దిసేపు సరదాగా మాట్లాడుకున్నారు.జగన్ తన యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో చిర్రా రవీందర్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు.నగరంలో ప్రత్యేకంగా కనిపించిన స్వాగత కటౌట్‌లు,వైఎస్ జగన్ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేసిన స్వాగత పోస్టర్లు,కటౌట్‌లు రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారితీశాయి.ముఖ్యంగా బేగంపేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌లు,పోస్టర్లు స్థానికంగా ఆకర్షణగా నిలిచాయి.వజ్రం ఎక్కడ ఉన్నా మెరుస్తుంది అంటూ జగన్‌ను ఉద్దేశించి ఏర్పాటు చేసిన స్వాగత సందేశాలు ప్రత్యేకంగా కనిపించాయి.అదేవిధంగా జగన్, కేసీఆర్, కేటీఆర్‌లతో కూడిన కటౌట్ కూడా అందరి దృష్టిని ఆకర్షించింది.ముగ్గురు నేతల చిత్రాలతో రూపొందించిన ఈ కటౌట్ రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించింది. జగన్‌కు స్వాగతం పలుకుతూ చిర్రా రవీందర్ యాదవ్ పెద్ద ఎత్తున పోస్టర్లు,బ్యానర్లు, కటౌట్‌లు ఏర్పాటు చేయడం విశేషంగా మారింది. హైదరాబాద్ పర్యటనలో భాగంగా జగన్‌ను కలిసిన అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ కొద్దిసేపు ఆయనతో ఆత్మీయంగా గడిపారు.ఈ భేటీతో పాటు నగరంలో ఆయనకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌లు, పోస్టర్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియో పరికరాలలో సవరణ




**హైదరాబాద్:** ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ సంస్థ తన స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోలోని ఎంపిక చేసిన పరికరాలలో సుమారు ?2,000 ధర సవరణను ఈరోజు ప్రకటించింది, ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. విస్తృత స్మార్ట్‌ఫోన్ పరిశ్రమను ప్రభావితం చేస్తున్న విడిభాగాలు మరియు ఇన్‌పుట్ ఖర్చుల నిరంతర పెరుగుదలకు ప్రతిస్పందనగా ఈ సర్దుబాటు చేపట్టబడింది. స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ ఒక సవాలుతో కూడిన వ్యయ పరిస్థితిని ఎదుర్కొంటూనే ఉంది; ఇందులో ప్రధాన విడిభాగాలు, ప్రత్యేకించి మెమరీ, అలాగే తయారీ, లాజిస్టిక్స్ మరియు ఇతర కీలక ఇన్‌పుట్ల ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ ఒత్తిళ్లు వివిధ ధర శ్రేణుల్లోని పరికరాల ఆర్థిక నిర్మాణాన్ని నిరంతరం ప్రభావితం చేస్తున్నందున, ఉత్పత్తి అనుభవంతో పాటు అందుబాటు ధరను సమతుల్యం చేస్తూ ధర నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవడం బ్రాండ్లకు అవసరమైంది. వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరను కొనసాగించేందుకు, ఈ అదనపు ఖర్చులలో గణనీయమైన భాగాన్ని ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ సంస్థ తానే భరించింది. అయితే, వ్యయ ఒత్తిడి కొనసాగుతున్నందున, ఈరోజు నుండి అమల్లోకి వచ్చే ఎంపిక చేసిన పరికరాలలో సంస్థ ఒక ప్రణాళికాబద్ధమైన ధర సవరణను అమలు చేసింది.

# భక్తి శ్రద్ధలతో మహిళలు వరలక్ష్మీ వ్రతం



**శామీర్ పేట్, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు రెండో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి, పూజా మందిరాలను పూలతో అందంగా అలంకరించారు. వరలక్ష్మీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నైవేద్యాలను సమర్పించి తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.వ్రతం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు (వాయనం) తాంబూలాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పలు ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులతో సందడి నెలకొంది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపించిన మోకిలా పోలీసులు..



**శంకర్ పల్లి: ఆగస్టు 21( ప్రజా జ్యోతి )** జనవాడ ప్రాంతంలో కూలీలకు గంజాయి విక్రయించేందుకు బైక్ పై వస్తున్న వ్యక్తిని మోకిలా పోలీసులు జనవాడ గేట్ సమీపంలో పట్టుకొని అదుపులో తీసుకొని రిమాండ్ పంపించిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. మోకిలా సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుధవారం సాయంత్రం ఏపీ 29 బి ఎక్స్ 37 51 నెంబర్ గల బైక్ పై వస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని తనిఖీ చేయగా అతని హ్యాండ్ బ్యాగ్ లో రెండు కిలోల 80 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుందామని తెలిపారు. నిందితుడు జగన్నాథ్ మండల్ ఒడిస్సా ప్రాంతం నుండి గంజాయిని జనవాడ ప్రాంతంలోని కూలీలకు విక్రయించడానికి వస్తుండగా అది కూడా తీసుకుందామని చెప్పారు. అతని మొబైల్ ఫోన్, బైక్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని సీఐ తెలిపారు.

# చేవెళ్లలో మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్ పల్లి మండల నాయకులు..



**శంకర్ పల్లి: ఆగస్టు 21( ప్రజా జ్యోతి )** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు, మొయినాబాద్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు కాలే శ్రీకాంత్ జన్మదిన సందర్భంగా శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను చేవెళ్లలో కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి, గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, శంకర్ పల్లి ఒకటవ వార్డు కౌన్సిలర్ అడ్వకేట్ ఆనంద్, గోపులారం గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు పార్శి బాలకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలే శ్రీకాంత్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# అర్హుల ఓట్లు పోకుండా చూడాలి

- బీఎల్‌వోలు అప్రమత్తంగా పనిచేయాలి
- జోనల్ ఇంచార్జ్ మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, కేఎస్ రత్నం



**చేవెళ్ల, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్‌వోలు అప్రమత్తంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఎస్ఐఆర్ జోనల్--3 ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సూచించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సీహెచ్‌ఆర్ గార్డెన్‌లో చేవెళ్ల అసెంబ్లీ బీఎల్‌ఏ--1, జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ విస్తృతస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మర్రి శశిధర్‌రెడ్డి, కేఎస్ రత్నం హాజరై బీఎల్‌ఏ--2, పార్టీ శ్రేణులకు ఎస్ఐఆర్ రెండో దశపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ రెండో దశలో అధికారులు ఓటర్లకు జారీ చేసే నోటీసులు, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బీఎల్‌ఏలు పరిశీలించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించిన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ వచ్చే నెల 16వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు ఉన్న గడువును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి బూత్ పరిధిలో బీఎల్‌ఏలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, మానయ్య, శ్రీకాంత్, భయానంద్, దయాకర్‌రెడ్డి, చంద్రకాంత్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు, బీఎల్‌ఏ--2లు పాల్గొన్నారు.

# కీ.శే. రాగం సుజాత యాదవ్ దశదినకర్మ మహా కార్యక్రమం ఘనంగా నిర్వహణ

- నివాళులర్పించిన ప్రముఖులు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమైన కీ.శే. రాగం సుజాత యాదవ్ (10-10-1974 శీ 13-08-2026) దశదినకర్మ కార్యక్రమం నల్లగండ్లలోని వారి స్వగృహం - విల్లా నెం. 224, వర్టెక్స్ కింగ్స్ పార్క్ విల్లాస్,శేరిలింగంపల్లి నందు అత్యంత భక్తి శ్రద్ధలతో,ఘనంగా నిర్వహించబడింది.ఈ దశదినకర్మ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మాజీ ఎంపి,బీసీ వెల్ఫేర్ & డెవలప్మెంట్ అడ్వైసర్ వి హన్మంత్ రావు,మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఏంపి గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్,మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి బీజెపి కంటస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్,వర్టెక్స్ వర్మ,చందానగర్ సీఐ శ్రీధర్,రాష్ట్ర నలుమూలల నుండి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు,కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు, ప్రజా ప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,మాజీ కౌన్సిలర్లు, సామాజిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు,బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కుమారులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రాగం సుజాత యాదవ్ మహిళా సాధికారత కోసం,పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి లేని లోటు తీరనిదని పలువురు నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం విచ్చేసిన అతిథులు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించారు.

# కొత్తూరు లో ఘనంగా వరలక్ష్మి వ్రతం

**హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**భారీగా పాల్గొన్న మహిళలు**



**కొత్తూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో మైసమ్మ దేవాలయంలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై అమ్మ వారికి భక్తి శ్రద్దలతో ప్రత్యక పూజలు నిర్వహించి మహిళలకు వాయనం అందజేశారు.ఈ పూజలు నిర్వహించడం వల్ల అమ్మ వారి కృపాకటాక్షం అందరిపై ఉంటుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మహిళలు తెలిపారు.గ్రామంలో అమ్మవారి ఆశీషులు అందరిపై ఉండాలని మహిళలు ప్రార్తించారు.

# గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

-మొదటిపేజీ తరువాయి
జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జోనల్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ డిసిపి రాజేష్, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, వివిధ శాఖల అధికారులు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అన్ని సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి, గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా, సజావుగా మరియు సమన్వయంతో నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రద్దీ నిర్వహణ, శాంతిభద్రతలు, ఊరేగింపు మార్గాల నిర్వహణ మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తుపై చర్చించారు. జిహెచ్ఎంసి ఇంజినీరింగ్, ఎస్ డబ్ల్యూఎం విభాగాలు రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, లైటింగ్, నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు, వ్యర్థాల తొలగింపు మరియు నిమజ్జనం అనంతరం శుభ్రపరిచే చర్యలపై వివరించారు.

హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు నీటి వనరులు, నిమజ్జన ప్రదేశాలు, నీటి వనరుల భద్రత, అవసరమైన ముందస్తు జాగ్రత్తలపై తమ సూచనలు అందించారు. విద్యుత్ శాఖ అధికారులు సమావేశంలో పాల్గొని, గణేష్ ఊరేగింపు మార్గాలు మరియు నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ భద్రత, విద్యుత్ తీగలు మరియు స్తంభాల తనిఖీ, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల సరిచేయడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్లు మరియు ఊరేగింపు విగ్రహాలకు విద్యుత్ తీగల నుండి తగినంత దూరం ఉండేలా చర్యలు చేపట్టేందుకు తమ సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కూడా సూచించారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు మరియు భాగ్యనగర్ ఉత్సవ సమితి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కూడా తమ సూచనలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జోనల్ కమిషనర్ అన్ని సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అవసరమైన ఫీల్డ్ తనిఖీలు నిర్వహించి, అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, విద్యుత్ భద్రత, లైటింగ్ మరియు నిమజ్జన ప్రదేశాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు మరియు భక్తులు పోలీస్, జిహెచ్ఎంసి, విద్యుత్, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖలకు సహకరించి, సూచించిన ఊరేగింపు మార్గాలు, సమయాలు మరియు భద్రతా నిబంధనలను పాటించాలని జోనల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. భక్తులు మరియు ప్రజల కోసం గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, ప్రశాంతంగా, పరిశుభ్రంగా మరియు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు శంషాబాద్ జోన్, జిహెచ్ఎంసి అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సమావేశానికి శంషాబాద్ డిసిపి రాజేష్, శంషాబాద్ జోన్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, లా & ఆర్డర్, ట్రాఫిక్ ఎసిపిలు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ అధికారులు, ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఈఈ, విద్యుత్ శాఖ అధికారులు, అలాగే భాగ్యనగర్ ఉత్సవ సమితి మరియు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు..

**జమ్మికుంట :** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ, జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపుని చ్చారు. సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సందేశాన్ని చాటిన మహనీయుడు గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు..

## మల్లికార్జున్ ఖర్గేకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి** విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేసిన మల్లికార్జున్ ఖర్గేవనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో ఖర్గే గారి నివాసంలో ఆయనను కలిసి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే మేఘారెడ్డి. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫార్మ్‌ను డబ్బులకు అమ్ముకున్నదంటూ, ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పై చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు పై సానుకూలంగా స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి దంపతులు

**వనపర్తి** బలిజపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలోనూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠతోపాటు శ్రీ పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీమతి వాసంతి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మరియు పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం బసవ కళ్యాణ ఆశ్రమ పీఠాధిపతి, మహా తపస్వి పూజ్య షడా బసవలింగ అవధూత స్వామి వారి× ఆశీస్సులను మాజీ మంత్రి దంపతులు స్వీకరించారు. స్వామివారితో ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడి, వారి ఆశీర్వాదం పొందారు. ఈ పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధి నెలకొనాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు

**రుద్రవరం :** వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది చేపడుతున్న కులాల వారీగా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, ఓసీల రిజర్వేషన్ కల్పించేందుకు ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. రుద్రవరం మండలంలో 21 గ్రామపంచాయతీలలోనీ వార్డుల వారీగా ఓటర్ల కులాలను గుర్తించడం జరిగిందన్నారు. కులాల వారిగా గుర్తించిన ఓటర్ల జాబితాను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. కులాల వారీగా గుర్తించిన ఓటర్ల జాబితాను త్వరలో అధికారులు ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు బాలాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

**హోళగుంద :** మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవడం అనవాయితీ. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు విశేష పూజలు చేపట్టారు. అంతేకాకుండా మహిళలు ఇళ్లలో అమ్మవారికి విశేష పూజలు చేసి ముత్తైదువులను ఇంటికి పిలిచి పసుపు కుంకుమ గాజులతో వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

## మంత్రి కొండా సురేఖ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం హాట్ కామెంట్స్

**హైద్రాబాద్ :** కొండా సురేఖ నియోజకవర్గం దాటితే ఆమెకు ఎవ్వరు ఓట్లు కూడా వేయరు కేటిఆర్, హరీష్ రావు ఎంకరేజ్ చేస్తేనే కొండా సురేఖ మాట్లాడుతుందనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు.

# ఉప్పల్ సాయిబాబా కాలనీ లో 60 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

### అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్ట్21,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి పరమేశ్వర్ రెడ్డి అభివృద్ధి పనులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి,సాయిబాబా కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ సాయిబాబా కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం తోపాటు తొందరలోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి బిక్షపతి గౌడ్,ప్రధాన కార్యదర్శి పి.ఆర్ సుబ్బారెడ్డి,యుగంధర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సునీత నర్సింహారెడ్డి తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,రామచంద్రయ్య శ్రీకాంత్,నరేష్ గౌడ్ మౌలానా రామాచారి,ఉపేందర్ యాదవ్ రమణారెడ్డి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ వెంకట్ రెడ్డి సురేష్ వెంకటేష్ దామోదర్ రెడ్డి,బిక్షంరెడ్డి,అంజిరెడ్డి నరసింహ,సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ నూతన కమిటీ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ




**శామీర్ పేట, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** ఓబీసీ సెల్ నూతన కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ నూతన కమిటీ ఏర్పాటు కోసం శుక్రవారం శామీర్ పేట మండలం అంతయిపల్లి లోని ఎస్ ఎన్ అర్ గార్డెన్ లో దరఖాస్తు ఫారం లను స్వీకరించారు. ఈ కార్యక్రమనికి ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కేతురి వెంకటేష్, ఓబీసీ అబ్జర్వర్ డాక్టర్ నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్, అలోక్ నాథ్, శామీర్ పేట రాజేష్, భాస్కర్, దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు భీమీడీ జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష క్రిష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, మేడ్చల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు నక్క సందీప్ గౌడ్, కర్రే రాజేష్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, చాప రాజు, దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్, సురేందర్ ముదిరాజ్, తుంగతుర్తి రవి, మేడ్చల్ మాజీ జడ్పీటీసీ సాయిపేట శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ మాజీ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్, ఏ ఎం సీ డైరెక్టర్ శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల బిడ్డ అందుకో చిరు సత్కారం

### పెంజర్ల సర్పంచ్ జగన్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు
### ఎమ్మార్పీఎస్ తోనే తగిన గుర్తింపు లభించింది
### పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**కొత్తూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో రాజకీయ ఓనమాలు నేర్చుకొని సర్పంచిగా గెలుపొంది గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ను ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ లో తమ తోటి సహచరుడు సర్పంచిగా గెలుపొందడం తమకెంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ లో అనేక ఉద్యమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన ఎర్రోళ్ల జగన్ గ్రామాభివృద్ధిలో కూడా తన మార్కును కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఎస్టీ వర్గీకరణ కోసం తామంతా ఐక్యంగా కలిసి పోరాటం చేశామని తెలిపారు. అనంతరం సర్పంచ్ జగన్ మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ సారాథ్యంలో ఎమ్మార్పీఎస్ లోనే తనకు తగిన గుర్తింపు లభించిందని చెప్పారు. పని పట్ల నిబద్ధత దానిని సాధించేవరకు అలుపెరగని పోరాటం చేసే తత్వం మందకృష్ణ మాదిగ దగ్గర నేర్చుకున్నానని పేర్కొన్నారు. అదే ఒరవడితో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని చెప్పారు. సన్మానించిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచంద్రయ్య మాదిగ,రేణుక మాదిగ,రాష్ట్ర నాయకులు వి ఎస్ రాజు మాదిగ,జిల్లా నాయకులు యిత రమేష్,ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి
### --శంషాబాద్ ఏబీవీపీ నాయకులు
### జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కు వినతి పత్రం అందించిన ఏబీవీపీ నాయకులు




**రాజేంద్రనగర్, ఆగష్టు 21 (ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారికి అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడం కళాశాల యాజమాన్యం బాధ్యత అని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. కళాశాలలో మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థులకు అవసరమైన విద్యా సౌకర్యాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులను మెరుగుపరచాలని, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ డిమాండ్ చేసింది. ముఖ్యంగా విద్యార్థుల భద్రత, ఆరోగ్యం మరియు విద్యాభ్యాసానికి సంబంధించిన సమస్యలపై అధికారులు, కళాశాల యాజమాన్యం తక్షణమే స్పందించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం ద్వారా కళాశాలలో మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని, విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యను కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని ఏబీవీపీ నాయకులు తెలిపారు. విద్యార్థుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్ ను కోరారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే విద్యార్థులతో కలిసి మరింత బలమైన కార్యాచరణ చేపడతామని ఏబీవీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..!


### రూపా రెడ్డి హత్యకు నిరసనగా హిప్పో క్యాంపస్ విద్యార్థులు రాలి..!



**నందిగామ, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి);** సమాజంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను మంచి విలువలను నేర్పించి వారి భవిష్యత్తులను తీర్చిదిద్దే గురువుగా లేదు ఉపాధ్యాయులు సమాజంలో విద్యను అందించడం ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైందని హిప్పో క్యాంపస్ మేనేజర్ శ్రవణ్ కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా నాగార్జున హై స్కూల్ మల్లేపల్లి ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా నందిగామ మండలంలోని రంగాపూర్ హిప్పో క్యాంపస్ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు రూప రెడ్డి కి ఘన నివాళు లర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రంగాపూర్ ఇన్మల్ నర్వ గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటివి పునర్వతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులకు పూర్తి బాధ్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో తల్లిదండ్రులుగా మన పిల్లలకి విద్యతోపాటు మానవత్వం గౌరవం నేర్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిప్పో క్యాంపస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం కార్మికులతో ఉంటా ఏ కార్మికులకు అన్యాయం జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదు!!.

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి )**ఓ భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాదశవత్తు కరెంటు తీగలపై పడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుడు బోరబండ నివాసి అతని పేరు ఇస్మాయిల్ గోకుల్ ప్లాట్స్ లో పనిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు, ఈ విషయాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి, ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మికులు రవి దగ్గరికి వెళ్లి ఇస్మాయిల్ అనే కార్మికునికి భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అని తెలుపడం జరిగింది... వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన అతను చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ విజయ్ హాస్పిటల్ కి వెళ్లి ఇస్మాయిల్ నీ పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది... వెంటనే ఈ ప్రమాదం ఎలా జరిగిందని అక్కడున్న భవన నిర్మాణ కాంట్రాక్టర్ ని అదే విధంగా భవన నిర్మాణ ఓనర్ ఇద్దరితో మాట్లాడి వివరాలను తెలుసుకొని ఇస్మాయిల్ అనే కార్మికునికి న్యాయం చేయాలని కార్మిక నాయకుడు రవి మాట్లాడడం జరిగింది.. కాంట్రాక్టర్ ఆస్పత్రిలో ఖర్చులు ఇప్పటివరకు రెండు లక్షల 50 వేలు రూపాయలు కాంటాక్ట్ పెట్టడం జరిగింది, అదేవిధంగా ఇంటి యజమాని 1,80,000 రూపాయలు కార్మిక కుటుంబానికి ఇప్పించడం జరిగింది... మొత్తం హాస్పిటల్ ఖర్చులతో కలిపి నాలుగు లక్షల 30000/-వేల రూపాయలు ఇప్పటివరకు ఇప్పించడం జరిగింది... కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికుల పట్ల నేనెప్పుడూ వాళ్ళ వెన్నంటే ఉంటూ ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సహించేది లేదు న్యాయం చేసేదాకా ఊరుకునేది లేదని ప్రతి ఒక్క కార్మికునికి నేను అండగా ఉంటానని భరోసా ఒక బాధ్యత రహితంగా కార్మికులకు మీడియా మిత్రుల ద్వారా తెలపడం జరిగింది... కార్మికుడు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.

# 96 లక్షలరూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి )**చింతల్ కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం చింతల్ పరిధిలోని రంగనగర్, దుర్గయ్యనగర్ కాలనీలలో రూ.96 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.రంగనగర్‌లో రూ.60 లక్షల వ్యయంతో వరద నీటి మురుగు కాలువ నిర్మాణానికి (స్టాం వాటర్ డ్రైన్), దుర్గయ్యనగర్‌లో రూ.36 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, గతంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం కాలనీవాసులు స్థానిక సమస్యలను, ముఖ్యంగా మంచినీటి విడుదల సమయాన్ని పొడిగించాలని శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ స్థానిక జలమండలి అధికారులతో మాట్లాడి మంచినీటి సరఫరా సమయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు, లక్ష్మణ్, నాగరాజు, అఖిల్ గౌడ్, సాయి యాదవ్, అనంత్ రావు, పద్మ, లాల్ మేస్త్రి, దుర్గయ్యనగర్ కాలనీ అధ్యక్షుడు సురేష్, అక్బర్, నాగేశ్వరరావు, షేక్ మీర్, రూప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్లపోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో

- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్.

-రూ. 2 లక్షల ఆర్థిక విరాళం అందజేత



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న గ్రామ దేవతలైన శ్రీ నల్లపోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించఆలయానికి విచ్చేసిన రవికుమార్ యాదవ్‌కు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు.కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామ దేవతలైన శ్రీ నల్లపోచమ్మ, భూలక్ష్మి అమ్మవార్లు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షగా ఉంటూ,వారి ఆశీస్సులతో అందరికీ అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో సామరస్యం,భక్తిభావాన్ని పెంపొందిస్తాయి.అలాగే, ఈ దైవకార్యానికి మరియు ఆలయాభివృద్ధి కి తన వంతు సహాయంగా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు ఆయన అందచేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామస్తులు ఎల్లేష్, కిషోర్, రవి యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్,నరేందర్ యాదవ్,బాబు,శ్రీను,విజయ్,మొదలగు వారు పాల్గొన్నారు.

# జీవన్గి గ్రామంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం మహిళలు ప్రత్యేక పూజలు



**బషీరాబాద్, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో పట్లోళ్ల అనిత శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసపు పవిత్రతకు మరింత శోభను చేకూర్చే వరలక్ష్మి వ్రత పర్వదినం మహిళలు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అమ్మవారు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అమ్మవారి అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగడి రాయచూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక:



**కొడంగల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలంలోని అంగడి రాయచూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీ తిని ఎన్నుకోవడం జరిగిందని నూతన గ్రామ అధ్యక్షుడిగా డి. బుగ్గప్పను ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి కోడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని పార్టీ నాయకులు తెలిపారు, అనంతరం మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా మండల అధ్యక్షుడు సంజీవరెడ్డిలకు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల్రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి నాగప్ప గోడల రాంరెడ్డి, పోయిని రాములు ,అంజిలప్ప వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి

బంట్వారం ఎస్ఐ విమల




**బంట్వారం 21 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని ఎస్ఐ విమల అన్నారు శుక్రవారం మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో కళాజాత బృందంచే సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ విమల మాట్లాడుతూ,,, బైక్ పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పజా అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు పలు ప్రాంతాలలో జరగబోయే శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు

# పడుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాల అధికారిక నిర్వహణకు స్వాగతం

జీఓ నెం.15 అమలు చేసి ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలి : ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్



**పరిగి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం సామాజిక విప్లవకారుడు, పేదల పెన్నిధి పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ స్వాగతించారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న, వర్ధంతిని డిసెంబర్ 10న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కన్నారు.ఈ నిర్ణయం తీసుకోవడంలో కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓ నెం.15ను అమలు చేసి, ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ వర్గంలోకి మారుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ సోదరులు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# ఇంకుడు గుంతల నిర్మాణాలతో భూగర్బ జలాల పరిరక్షణ సాధ్యం..

అవసరమైన చోట్ల ఇంకుడు గుంతలు నిర్మించాలని అధికారులకు చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ సూచన



**పరిగి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భంలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంచవచ్చని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంత నమూనాను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీరు భూగర్భంలోకి చేరి నీటి వనరులు సంరక్షించబడతాయని, భవిష్యత్తులో నీటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి తగ్గుతుందని తెలిపారు.ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా వివరించి అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, డీఈ సాయికుమార్, మహేందర్, కౌన్సిలర్లు యూసుఫ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం పూరిగుడిసెల పరిశీలన

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం.చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 21 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల కోసం గుడిసెల పరిశీలన పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం చౌడాపూర్ మండలంలోని పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించే లక్ష్యంతో గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది.ఇందులో భాగంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని మొగులపల్లి గ్రామంలో పూరిగుడిసెలను సందర్శించి,నిరుపేద కుటుంబాల పరిస్థితులను పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎం.చంద్రశేఖర్ తెలిపారు.మండలంలోని కన్మన్‌కల్వా,కొత్తపల్లి,మల్కాపూర్,నిర్సబ్ తండా,వీరాపూర్,చౌడాపూర్,మందిపాల్ తదితర గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలను, పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అర్హులైన నిరుపేదలకు త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి,శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ,చాకల్‌పల్లి సర్పంచ్ చెన్నయ్య,చిన్నమేగ్య తండా సర్పంచ్ పద్మా కోట్యా,చాకల్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్,బొక్కా చెన్నయ్య,చౌడాపూర్ మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మొగులయ్య ,రవి, మొగులయ్య,రాములు,సత్యం,శ్రీనివాసులు,శేరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా ఇసుక వేలం







## ఇసుక వేలాన్ని రూ.1.03,000 కైవసం చేసుకున్న ఎం. శ్రీనివాస్

**బషీరాబాద్, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** ఎలాంటి అనుమతులు లేకుండా తరలించిన ఇసుకను శుక్రవారం బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహించారు. తహశీల్దార్ షాహిదా బేగం ఆధ్వర్యంలో ఆర్ఐ నాగార్జున రెడ్డి ఇసుక వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో కొర్విచెడ్ సర్పంచ్ నవీన్ రెడ్డి, ఎక్మాయి మోహన్, బషీరాబాద్‌కు చెందిన జమీర్, తాండూర్ అయ్యప్పనగర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జమీర్ రూ.50 వేలతో వేలంపాటను ప్రారంభించగా, పాల్గొన్న వారు పోటాపోటీగా ధరను పెంచారు. చివరకు నవీన్ రెడ్డి, శ్రీనివాస్ మధ్య పోటాపోటీగా ధర పెరగగానవీన్ రెడ్డి ఒక లక్ష 2000 వేలు రూపాయల దగ్గర డ్రాప్ అవ్వడం జరిగింది, చివరగా తాండూర్ అయ్యప్పనగర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్ రూ.1,03,000కు ఇసుక వేలాన్ని కైవసం చేసుకున్నారు.వేలంలో ఇసుకను దక్కించుకున్న ఎం. శ్రీనివాస్ రూ.1,03,000కు సంబంధించిన డీడీని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆర్ఐ నాగార్జున రెడ్డి సూచించారు.

# విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను వేగవంతం చేయాలి





**- కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు21(ప్రజా జ్యోతి):** జిల్లాలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతో పాటు ఆధార్ అనుసంధానం, ఆఫర్ జనరేషన్, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎన్) లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మండల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులతో విద్యాశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా విద్యార్థుల నమోదు, ఆధార్ అనుసంధానం, ఆఫర్ జనరేషన్, ఎఫ్ ఎల్ ఎన్ ప్రగతిని సమీక్షించారు. ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రీ-ప్రైమరీతో పాటు 1వ తరగతి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఆఫర్ జనరేషన్ ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను సాధించేలా ఎఫ్ ఎల్ ఎన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రతి ఎంఈఓ నెలకు కనీసం 15 పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించి, బోధన, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ ప్రగతిని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గత పర్యటనలో ఇచ్చిన సూచనలు అమలయ్యాయా లేదా అన్నది తదుపరి పర్యటనలో తప్పనిసరిగా సమీక్షించాలని ఆదేశించారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై ప్రతిరోజూ ప్రగతిని సమీక్షిస్తూ, పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌లో వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో నిలిపేందుకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఉల్లి సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం





**- ఎకరాకు రూ.8 వేల సబ్సిడీ**
**- ఉల్లి నిల్వ నిర్మాణానికి రూ.లక్ష సాయం దరఖాస్తుకు 29 వరకు గడువు**
**- జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఏ సత్తార్**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఉల్లి సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నందున రైతులు ఉల్లి సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఏ. సత్తార్ సూచించారు. ఉల్లి సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులకు ఎకరాకు రూ.8,000 సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఉల్లి సాగుకు నీరు నిల్వ ఉండని ఎర్ర, ఇసుక లోమి, లోమి నేలలు అనుకూలమని, ఎకరాకు 4-5 కిలోల నాణ్యమైన విత్తనం అవసరమని చెప్పారు. 45-50 రోజుల వయసున్న ఆరోగ్యకరమైన నారును ప్రధాన పొలంలో నాటుకోవాలని సూచించారు. వరుసల మధ్య 15 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ. దూరం పాటిస్తూ, డ్రిప్ సేద్యంతో నీటిని అందిస్తే మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు 80-120 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు.

**ఉల్లి నిల్వకు రూ.లక్ష సబ్సిడీ :** కోత సమయంలో మార్కెట్ ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఉల్లిని వెంటనే విక్రయించకుండా శాస్త్రీయంగా నిల్వ చేసుకుని, ధరలు పెరిగినప్పుడు విక్రయించుకునే అవకాశం ఉందని సత్తార్ తెలిపారు. 25 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఉల్లి నిల్వ యూనిట్ నిర్మాణానికి రూ.1 లక్ష సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. దీంతో పంట అనంతర నష్టాలను తగ్గించడంతో పాటు రైతులు మెరుగైన ధర పొందవచ్చన్నారు.

**29 వరకు దరఖాస్తులు :** ఉల్లి సాగు సబ్సిడీ కోసం రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా,పాస్‌బుక్ వివరాలు, పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 29, 2026 అని తెలిపారు. గత సంవత్సరం ఉల్లి సాగు సబ్సిడీ పొందిన లేదా క్లెయిమ్ చేసిన రైతులు ఈ ఏడాది మళ్లీ సబ్సిడీకి అర్హులు కాదని, కొత్తగా అర్హత కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు గడువులోగా సంబంధిత ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సత్తార్ కోరారు.

# కరాటే విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేత

**కొడంగల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మండలంలోని రుద్రారం, పెద్ద నందిగామ ఈ టూర్ చిట్లపల్లి, తదితర పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు కరాటే మాస్టర్ కరాటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరాటే విద్యను నేర్పించారు. కరాటే విద్య పరీక్షలో ఉత్తీర్ణులైన వారందరికీ కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్, కొడంగల్ ఎస్సై సత్యనారాయణ తో కలిసి విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినిలకు కరాటే నేర్చుకోవడం చాలా ముఖ్యమని తమను తాము రక్షించుకోవడంలో కరాటే విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆత్మరక్షణ కోసం విద్యార్థినీ విద్యార్థులందరూ కరాటే విద్యతో పాటు యోగ తదితర విద్యలను నేర్చుకోవాలని



క్రమశిక్షణతో మెలగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పెద్ద నందిగామ సర్పంచ్ చెన్ బాస్ కుమార్ పెద్ద నందిగామ హెచ్ఎం నారాయణ టీచర్ , కొడంగల్ ఎస్సై సత్యనారాయణ



మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రమేష్ మరియు 35 మంది విద్యార్థులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన బాటలో ఉద్యోగులు.!

**పిఆర్సి డిఏలు ఓపిఎస్ పునరుద్ధరణకు డిమాండ్.**
**ఈ నెల 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా?**
**సెప్టెంబర్ 10న హైదరాబాదులో మహాధర్నా**
**జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయని, జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ అన్నారు అన్నారు. పిఆర్సిని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న ఆరు డీఎలను విడుదల చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్సిల్ స్కీమ్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ (ఓపిఎస్) విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతున్నాయి.. ఉద్యోగులు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని జీవో నెంబర్ 25ను సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. జీవో నెంబర్ 90 అమలు చేయడంలో పాటు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్, కార్మికులకు సంబంధిత ఇతర పెండింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**దశలవారీగా వారిగా ఆందోళన కార్యక్రమాలు.**

సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఎసి ప్రకటించిన కార్యాచరణ లో భాగంగా ఈనెల 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షనర్ విద్రువ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు.

**పిఆర్సి అమలు చేయాలి..**
**ఊటు యశ్వంత్ జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్..**

ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న పిఆర్సి అమలు కాకపోవడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండటం ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తికి కారణం అవుతుంది. సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ పై ఇచ్చిన హామీలు అమలులో జాప్యం జరుగుతుందని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఆరోగ్యపతకం సమస్యలు వెంటనే పరిష్కరించి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలీ లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు..

**ఉద్యోగుల హక్కు లను గుర్తించాలి...**
**డాక్టర్ కే.రామరావు టిజిఈజె ఏసి జిల్లా కన్వీనర్..**

ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏలు ,పిఆర్సి వివిధ బిల్లులు వెంటనే చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలి. కుటుంబ ఉద్యోగ బాధ్యతలతో రతమతమవుతున్న ఉద్యోగులపై అధికారులు వేధింపులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే ఉద్యోగుల ఐక్యశక్తిని ప్రజాస్వామ్యం పద్ధతిలో చూపిస్తామని అన్నారు...

## శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు..

**జమ్మికుంట :** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ, జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపుని చ్చారు. సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సందేశాన్ని చాటిన మహనీయుడు గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు..

## మల్లికార్జున్ ఖర్గేకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి** విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేసిన మల్లికార్జున్ ఖర్గేవనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో ఖర్గే గారి నివాసంలో ఆయనను కలిసి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే మేఘారెడ్డి.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫార్మ్‌ను డబ్బులకు అమ్ముకున్నదంటూ, ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పై చర్యలు తీసుకోవాలనీ కోరారు.ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు పై సానుకూలంగా స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి దంపతులు

**వనపర్తి** బలిజపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలోనూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠతోపాటు శ్రీ పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీమతి వాసంతి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మరియు పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీశైలం బసవ కళ్యాణ ఆశ్రమ పీఠాధిపతి, మహా తపస్వి పూజ్య షడా బసవలింగ అవధూత స్వామి వారి× ఆశీస్సులను మాజీ మంత్రి దంపతులు స్వీకరించారు. స్వామివారితో ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడి, వారి ఆశీర్వాదం పొందారు.ఈ పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధి నెలకొనాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.అలాగే ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు

**రుద్రవరం :** వార్డుల వారీగా ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది చేపడుతున్న కులాల వారీగా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, ఓసీల రిజర్వేషన్ కల్పించేందుకు ఓటర్ల కులాల గుర్తింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. రుద్రవరం మండలంలో 21 గ్రామపంచాయతీలలోనీ వార్డుల వారీగా ఓటర్ల కులాలను గుర్తించడం జరిగిందన్నారు. కులాల వారిగా గుర్తించిన ఓటర్ల జాబితాను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. కులాల వారీగా గుర్తించిన ఓటర్ల జాబితాను త్వరలో అధికారులు ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు బాలాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# “బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి” బస్సు యాత్ర





### ఇబ్రహీంపట్నంలో ఘన స్వాగతం పలికిన నాయకులు

### సమాజంలో మార్పు రావాలన్నా కావలి నరసింహ

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి:** “బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి” నినాదంతో దేశంలో వ్యాప్త సీపీఐ బస్సు యాత్రకు ఇబ్రహీంపట్నంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. “బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి” అనే నినాదంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర కొనసాగుతోంది. జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బస్సు యాత్రను చేవెళ్లలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు. ఈ క్రమంలో శుక్రవారం బస్సు యాత్ర ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఘన స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ ఇతర నాయకులు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ... దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కార్మికులు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ నిలబడుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని జంగయ్య తెలిపారు. బస్సు యాత్రలో సీపీఐ నాయకులు, ఓరుగంటి యాదయ్య, పోచమోని నీలమ్మ, ప్రభు లింగం, బొడ్డుల జంగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐఎస్ఎఫ్ క్రాంతి, మహిళా జిల్లా కార్యదర్శి శ్రీదేవి, వంశీవర్ధనరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల నాయకులు ములుగు శివరాల, లక్ష్మయ్య, నర్సింహా, సూర్యం, సీతయ్య, నర్సింహా, యాదయ్య, బండ నర్సింహా, మున్సిపల్ నాయకులు బండి నరసింహ, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సొసైటీ పేరుతో అక్రమాల దందా ఆపాలి

### సొసైటీ పేరుతో అక్రమాల దందా ఆపాలి..మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### అర్హత లేకున్నా రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపణలు సొసైటి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్

### బైలా నిబంధనలకు విరుద్ధంగా కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్లు చేశారని అసోసియేషన్ ప్రతినిధుల ధ్వజం




**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరును అడ్డుపెట్టుకుని అక్రమ లావాదేవీలకు పాల్పడి కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కె. మల్లారెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అర్హత లేనివారికి సభ్యత్వాలు కల్పించడం ఒకే ప్లాట్‌ను పలువురికి రిజిస్ట్రేషన్ చేయడం, నకిలీ పత్రాలు సృష్టించడం వంటి తీవ్ర ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడి హోదాను అడ్డుపెట్టుకుని మల్లారెడ్డి బైలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. సొసైటీకి సంబంధించిన ప్లాట్లను తన కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు.

### ఒకే ప్లాట్‌పై వేర్వేరు లావాదేవీలు?

సొసైటీకి సంబంధించిన సుమారు వంద పత్రాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఒకే ప్లాట్ నంబర్, సర్వే నంబర్, హద్దుల ఆధారంగా వేర్వేరు వ్యక్తుల పేర్లపై లావాదేవీలు జరిగినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. అర్హత, సభ్యత్వం, ప్లాట్ కేటాయింపు నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్లు జరిపినట్లు ఆరోపించారు. సొసైటీ బైలా ప్రకారం అర్హత లేని వ్యక్తులను సభ్యులుగా చేర్చడంతోపాటు వారికి సభ్యత్వ నంబర్లు కేటాయించారని పేర్కొన్నారు. సొసైటీతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు రెక్టిఫికేషన్, క్యాన్సిలేషన్ డీడ్లను నమోదు చేయడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

### ఫిర్యాదులు చేసినా చర్యలేవీ?

ఈ వ్యవహారంపై గతంలోనే ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమాలకు అడ్డుకట్ట పడలేదని మండిపడ్డారు. ప్రస్తుతం నారాపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన పలు వివాదాస్పద డాక్యుమెంట్లను పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు. మల్లారెడ్డికి సంబంధించిన కొన్ని సివిల్, క్రిమినల్ కేసులు ఇప్పటికే న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.

### రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలి

నకిలీ పత్రాలు, మోసం, డబుల్ రిజిస్ట్రేషన్లు, అనధికారిక ప్లాట్ కేటాయింపుల ఆరోపణలపై ప్రత్యేక బృందంతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని పోలీసులను కోరారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులు, సొసైటీ బైలా, సభ్యత్వ రిజిస్టర్లు, ప్లాట్ కేటాయింపు పత్రాలు, రెక్టిఫికేషన్, క్యాన్సిలేషన్ డీడ్లను స్వాధీనం చేసుకుని పరిశీలించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలితే మల్లారెడ్డితోపాటు ఆయనకు సహకరించిన అధికారులు, మధ్యవర్తులు ఇతర వ్యక్తులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపబోమని, ఉన్నతాధికారులకు మరోసారి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. భాస్కర్, కోశాధికారి సోలిపురం ముత్యంరెడ్డి, సహాయ కార్యదర్శి జి. రంగారెడ్డి, ముఖ్య సలహాదారు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటల పర్యటన



కొల్తూరు గ్రామంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పర్యటించారు. పారిశ్రామిక కంపెనీల వ్యర్థాలతో కలుషితమైన నీటితో కుంటలు మరియు చెరువులు కాలుష్య కూపంగా మారి అందులో ఉన్న చేపలు మరియు నీటి తాగనీకి వచ్చే పశు సంపద ఇతర వన్యప్రాణులు మృతి చెందుతున్నాయని తెలియడంతో చెరువు దగ్గరికి వెళ్ళి స్వయంగా పరిశీలించిస్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల్లోకి రాకుండా కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలు కూడా ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేసుకొని కలుషిత నీళ్ళు బయటికి రాకుండా చూసుకోవలసిన బాధ్యత వారి మీద ఉందని లేదంటే ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీడిమెట్ల కెమికల్ ఇండస్ట్రీ ఏరియా, జీనోమ్ వాలీ, తుర్కపల్లి, జవహర్ నగర్ డంప్ యార్డు నుంచి వచ్చిన మురుగునీరు, వాసన వల్ల ఈ ప్రాంత ప్రజల జీవనం దుర్భరంగా మారింది. – వీచే గాలి విషం అయ్యింది.– చర్మం దద్దుర్లు, ఊపిరితిత్తుల వ్యాధులు, అబార్షన్లు, క్యాన్సర్, పశువులు ప్రెగ్నెంట్ అవ్వడం లేదు.– ఒక్కమాటలో చెప్పాలంటే వీరు నరకంలో బ్రతుకుతున్నారు.– ఇవి మురికి కూపాలు కావు, ప్రాణాలు తీస్తున్న నరక కూపాలుగా మారాయి. – ఇంత టెక్నాలజీ వచ్చినా, నిబంధనలు వచ్చినా రసాయన వ్యర్థాలను అరికట్టలేక పోతున్నారు. – ప్రతి పరిశ్రమలో ట్రీట్మెంట్ ప్లాంట్ పెట్టాలి కానీ కొద్దిమంది ఫార్మా కంపెనీల యాజమాన్యాలు బోర్లు వేసి ఆ రసాయన వ్యర్థాలను భూమిలోకి పంపిస్తున్నారు. డ్రైనేజీలలో వదిలి పెడుతున్నారు. – దీనివల్ల చెరువుల్లో ఉన్న చేపలు, వాటిని తిన్న కొంగలు, పక్షులు చనిపోతున్నాయి. నీళ్లు తాగి పశువులు చనిపోతున్నాయి.– కొల్తూరు గ్రామంలో జీనోమ్ వ్యాలీ నుండి వచ్చిన రసాయన వ్యర్థాల వల్ల దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చేపపిల్లలు చనిపోయాయి. ఈ చేపలు పెరిగితే కోటి రూపాయల సంపద. 250 కుటుంబాలు ఈ చేపల మీద ఆధారపడి ఉన్నాయి. కళ్ళముందే చనిపోతుంటే వీరు విలవిలలాడుతున్నారు. – ఫార్మాకంపెనీల వల్ల మాకు ఉపాధి దొరుకుతుంది అనుకున్నాం, కానీ వీటివల్ల మా ప్రాణాలే పోతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.– కిడ్నీ డయాలసిస్, అబార్షన్ వల్ల ఈ ఊరు వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు. – సంపాదన అంతా ఆసుపత్రులకే అవుతుంది. – పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు పెద్ద కంపెనీ వారు ఇచ్చే డబ్బులకు మరిగి పేదలు చచ్చిపోతున్న పట్టించుకోవడం లేదు.– ఈ ప్రాంత ఎంపీ గా అవసరం అయితే డిల్లీ వరకు కంప్లైంట్ చేస్తాం..– దీనికి శాశ్వత పరిష్కారం అందించేవిధంగా చర్యలు తీసుకుంటాము.

## సెప్టెంబర్ 1 నుంచి పెరగనున్న టాటా కార్ల ధరలు.. ఏడాదిలో మూడోసారి పెంపు




టాటా కార్ల ధరల్ని పెంచబోతున్నట్లు టాటా మోటార్స్ సంస్థ ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి టాటా కార్ల ధరలు పెరగనున్నాయి. మోడల్, వేరియెంట్‌ను బట్టి గరిష్ఠంగా రూ.25,000 వరకు కార్ల ధరల పెంపు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంస్థ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ప్యాసింజర్ వెహికల్స్ ధరలు పెరుగుతాయని వెల్లడించింది. యూనిఫాం ధరల పెరుగుదలని కంపెనీ ప్రకటించలేదు. అంటే, ఒక్కో వేరియెంట్‌పై ఒక్కో రకమైన పెంపు ఉండొచ్చు. టాటా మోటార్స్ సంస్థ ఈ ఏడాదిలో కార్ల ధరల్ని పెంచడం ఇది మూడోసారి. ఇంతకుముందు ఏప్రిల్ 1 నుంచి కార్ల ధరలు పెరగగా, ఆ తర్వాత జూలై 1 నుంచి మరోసారి ధరల పెంపును టాటా మోటార్స్ అమలు చేసింది. ఇప్పుడు సెప్టెంబర్ 1 నుంచి మూడోసారి ధరల్ని పెంచబోతుంది. ఏప్రిల్‌లో ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) వెహికల్స్ ధరల్ని 0.5 శాతం పెంచింది. పెట్రోల్, డీజిల్.. రెండు రకాల వాహనాలపై ధరల్ని పెంచింది. ఆ తర్వాత జూలై 1 నుంచి మరో 1.5 శాతం ధరల్ని పెంచింది. టాటా మోటార్స్‌తోపాటు ఇతర వాహన సంస్థలు కూడా తమ ధరల్ని పెంచుతున్నాయి. హ్యుండాయ్ మోటార్ ఇండియా సంస్థ కూడా ఈ ఏడాది మూడుసార్లు ధరలు పెంచింది. చివరగా గత బుధవారం ధరల పెంపుపై ప్రకటన చేసింది. ఆ తర్వాత మారుతి సుజుకి సంస్థ కూడా తమ కార్ల ధరల్ని ఇటీవలి కాలంలో పెంచింది. ధరల పెరుగుదల నేపథ్యంలో టాటా కార్స్ కొనాలనుకుంటున్న వినియోగదారులు సెప్టెంబర్ 1 కంటే ముందు.. అంటే, ఈ నెల చివరిలోపు కార్లు కొనుక్కోవడం మంచిది. పెరగబోయే ధరల భారం నుంచి అప్పుడే తప్పించుకోవచ్చు.

## సాగు భూమిలో భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఏర్పాటు చేస్తే రైతులకు పరిహారం

చాలా చోట్లా భారీ విద్యుత్ టవర్లు చూసే ఉంటారు కదా. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో కూడా ఇలాంటి భారీ ఎత్తైన విద్యుత్ టవర్లు కనిపిస్తూ ఉంటాయి. రైతులు సాగు చేసే వ్యవసాయ భూమిలో వీటిని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తారు. అయితే రైతుల పొలాల్లో ఇలాంటి భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్లు నిర్మించినప్పుడు రైతులకు పరిహారం చెల్లించే నిబంధనలు ఉన్నాయి. అయితే ఇది సాధారణంగా నెలనెలా అద్దె రూపంలో ఉండదు. టవర్ ఎక్కడ పడింది, విద్యుత్ లైన్ కింద ఎంత భూమి ప్రభావితమైంది, పంటలు/చెట్లు దెబ్బతిన్నాయా వంటి అంశాల ఆధారంగా పరిహారం ఉంటుంది. ఇలాంటి భారీ టవర్లు సాధారణంగా పవర్ ట్రాన్స్‌మిషన్ సంస్థలు నిర్మిస్తాయి. దేశవ్యాప్తంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ యుటిలిటీస్, అలాగే కొన్ని ప్రైవేట్ ట్రాన్స్‌మిషన్ సర్వీస్ ప్రోవైడర్స్ ప్రాజెక్టులను అమలు చేస్తాయి. తెలంగాణలో రాష్ట్ర స్థాయిలో ు+ు=ూచీూజూ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను ప్లాన్ చేసి, నిర్మించి, నిర్వహిస్తుంది.

## మంత్రి కొండా సురేఖ పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం హాట్ కామెంట్స్



**హైద్రాబాద్ :** కొండా సురేఖ నియోజకవర్గం దాటితే ఆమెకు ఎవ్వరు ఓట్లు కూడా వేయరు కేటిఆర్, హరీష్ రావు ఎంకరేజ్ చేస్తేనే కొండా సురేఖ మాట్లాడుతుందనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూతల్లి సురేఖ ,తండ్రి మురళి కలిసి సుస్మిత తో మాట్లాడిస్తున్నారుసుస్మిత నీ బిడ్డ కదాఆస్థులన్ని బిడ్డకు ఇవ్వట్లేదా?ుతీబ లో కొండా సురేఖ, మురళి ఏమి సంపాదించారో మాకు తెలుసుకాంగ్రెస్ పార్టీ కి కొండా సురేఖ చేసిన శ్రమ ఏంటి? అని ప్రశ్నించారు. కొండా సురేఖ ఎప్పుడైనా పార్టీ కోసం జైల్ కు పోయిందా?పక్క జియోజకవర్గంలో ఒక్క ఎమ్మెల్యేను గెలిపించావా సురేఖ?సుస్మిత పిల్ల కాదుఆమె అనుభవ శాలిసీఎం రేవంత్ రెడ్డి 24 గంటలు పార్టీ కోసం కష్ట పడ్డడుపార్టీని బ్రతికించాలని ఆలోచిస్తున్నారుకష్ట పడ్డ నాయకున్ని విమర్శిస్తారా?పార్టీ కోసం కష్టపడ్డది పీసీసి అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డివీళ్లు అందరూ కష్ట పడితే కొండ సురేఖ పదవి అనుభవిస్తుందిఎన్నికల ముందు వరకు కొండా సురేఖ బితీబ లో ఉందిహై కమాండ్ కు లాయల్ గా ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారుకార్యకర్తలు శ్రమిస్తేనే కొండా సురేఖ గెలిచింది అనిగుర్తుపెట్టుకోవాలన్నారుగెలిచి పార్టీకి కొండా సురేఖ చేసింది ఏంటిఎవరైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే. రేవంత్ రెడ్డి సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆదేశాలతో నిద్ర పోకుండా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగాడుగడీలను బద్దలు కొట్టిండు రేవంత్ రెడ్డి అని గుర్తించుకోవాలన్నారు.